వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 157 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-






## అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు..

- కిరాయి రౌడీలతో చెలరేగితే చండాడుతాం
- దుర్బుద్ధి పనులను మారుకోకుంటే జైలుకు తరలిస్తాం
- కేసీఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి
- తెలంగాణను అప్పులతో ముంచారు
- తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు
- మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
- వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్‌ను ప్రముఖ నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్ వేదికగా విజయోత్సవ సభలో సిఎం రేవంత్

వరంగల్,

తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో

-మిగతా 3 లో



## చెరువుల రక్షణకు కఠిన చర్యలు


అక్రమాలు కూల్చడమే కాదు...

హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

సంగారెడ్డి,

అక్రమకట్టడాలు కూల్చివేతలే కాదు..కబ్జా చేసిన చెరువులను పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ,

-మిగతా 3 లో



## మహారాష్ట్రలో నేడే పోలింగ్

- 288 స్థానాలకు పోటాపోటీ
- అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- వర్లి నియోజకవర్గంలో ఆసక్తికర పోటీ

ముంబై,

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒక 'మినీ' సంగ్రామాన్ని తలపించింది. ఆరు ప్రధాన పార్టీలు, ఆ పార్టీలకు చెందిన రాష్ట్ర, కేంద్ర అగ్రనేతల హోరాహోరీ ప్రచారంతో ఇక్కడ తీవ్ర

-మిగతా 3 లో

## కొడంగల్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..?



- లగచర్ల.. చైనా సరిహద్దుల్లోని కల్లోలిత ప్రాంతమా..?
- అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండ
- మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా?
- వాళ్ళని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..?
- వాస్తవాలను తొక్కిపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది..?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- కాంగ్రెస్ అసమర్థ పాలనతో నిత్యం ఆత్మహత్యలు

హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో ఇంతటి నిర్బంధం ఏమిటి..? కొడంగల్ ఏమైనా పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..? లేక లగచర్ల.. చైనా సరిహద్దుల్లో ఉన్న కల్లోలిత ప్రాంతమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. లగచర్లకు వెళ్తున్న మహిళా సంఘాల నేతలపై పోలీసులు దౌర్జన్యం ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ప్రజా సంఘాలకు చెందిన మహిళా నేతలను పోలీసులు

-మిగతా 3 లో




## ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

- అన్నిరంగాల్లో విఫలం అయ్యిందని ప్రజలు అంటున్నారు
- హామిల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా
- నీతో మోడీ ఎందుకు..మేము వస్తాం...ఎక్కడో చెప్పండి
- లగచర్ల ఘటనతో రాష్ట్ర రైతుల్లో తీవ్ర ఆందోళన
- ఏ క్షణాన మా భూములు పోతాయో అని భయం
- మీడియా సమావేశంలో బిజెపి ఎంపి ఈటెల రాజేందర్

హైదరాబాద్,

కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. ఏం ఘనత సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని సూటిగా

-మిగతా 3 లో




## నింగిలోకి దూసుకుపోయిన జీశాట్-20

- నింగిలోకి మోసుకుపోయిన ఫాల్కన్ 9 రాకెట్
- విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో

హైదరాబాద్,

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో రూపొందించిన అత్యంత అధునాతన సమాచార శాటిలైట్ జీశాట్-20 నింగిలోకి దూసుకుపోయింది. స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ 9 రాకెట్ ఈ జీశాట్-20ను నింగిలోకి మోసుకుపోయింది. అమెరికాలోని ఫ్లోరిడా కేప్ కెనావెరల్ వేదికగా ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. సుమారు



## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

- రెగ్యులరైజ్ జివో 16 కొట్టివేత
- క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని వెల్లడి
- రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యోగులు

హైదరాబాద్,

కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు

## గ్రామాల్లో పరిశుభ్రత అందరి బాధ్యత

- ప్రధాన సమస్యగా మారిన డంపింగ్ యార్డ్
- మండలం యూనిట్‌గా డంపింగ్ యార్డ్‌లను ఏర్పాటు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి
- శాసన మండలి ముందుకు పంచాయతీరాజ్ బిల్లు
- ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి,

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సమావేశాలో పంచాయతీరాజ్ బిల్లును ప్రవేశపెట్టారు.. ఆశాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.. గ్రామాల్లో పరిశుభ్రత అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అయితే, డంపింగ్ యార్డ్ సమస్య ప్రధానంగా మారిందన్నారు.. దీని కోసం మండలం యూనిట్‌గా డంపింగ్ యార్డ్‌లను ఏర్పాటు చేస్తున్నాం అని వివరించారు.. ఇక, 2019-24 మధ్య

## ఆ ఇద్దర్ని భారత్‌కు అప్పగించండి.. బ్రిటన్‌ను కోరిన ప్రధాని



హైదరాబాద్

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విదేశీ పర్యటనలో బిజీబిజీగా గడుపుతున్నారు. ప్రస్తుతం ఆయన బ్రెజిల్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. బ్రెజిల్ రాజధాని రియో డి జెనీరో వేదికగా సోమవారం ప్రారంభమైన జీ20 దేశాల శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా పలు దేశాధినేతలతో మోడీ వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆర్థిక నేరగాళ్లు విజయ్ మాల్యా, నీరవ్ మోడీలను భారత్‌కు అప్పగించాలని ఆయన్ని మోడీ కోరారు.

## రాష్ట్రపతి దృష్టికి లగచర్ల ఘటన..



హైదరాబాద్ :

వికారాబాద్ జిల్లా లగచర్ల వ్యవహారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వద్దకు చేరింది. ఆమె అపాయింట్‌మెంట్ కోసం లగచర్ల ఫార్మా బాధిత కుటుంబాలు ఢిల్లీలో వెయిట్ చేస్తున్నాయి. ఇప్పటికే ఇక్కడి భూసేకరణకు సంబంధించిన అంశాలను బీఆర్‌ఎస్ నేతలు రాష్ట్రపతి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ అరెస్టులపై ఎస్సీ, ఎస్టీ, మహిళా, జాతీయ మానవహక్కుల కమిషన్‌లను కలిసి బాధితులు ఫిర్యాదు చేశారు.

## మణిపూర్‌లో శాంతిభద్రతలు అదుపుతప్పాయి

-మణిపూర్‌లో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోంది
-ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేందుకు జోక్యం చేసుకోవాలి
-రాష్ట్రపతి జోక్యంతోనే మణిపూర్‌లో మళ్లీ శాంతి
-రాష్ట్రపతిని కోరిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

హైదరాబాద్ :



ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో కొంతకాలంగా మళ్లీ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని, వాటిని పునరుద్ధరించేందుకు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరారు. ఈ మేరకు ఆయన రెండు పేజీల లేఖ రాశారు. మణిపూర్‌లో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఫిర్యాదు చేశారు. ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేందుకు వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల కారణంగా ఇప్పటివరకు మహిళలు, చిన్నారులు సహా 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. లక్షలాది మంది రోడ్డున పడ్డారన్నారు. కేవలం రాష్ట్రపతి జోక్యం చేసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, మళ్లీ మణిపూర్ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించగలుగుతారని లేఖలో పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు

### హైకోర్టును ఆశ్రయించిన శ్రావణ్ కుమార్

హైదరాబాద్,

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. గత కొంతకాలంగా ఈ కేసులో విచారణ కొనసాగుతూనే ఉంది. తాజాగా పలువురు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు పోలీసులు నోటీసులు ఇవ్వడంతో మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఈ కేసులో ఓ మీడియా ఛానెల్ ఎండీగా ఉన్న శ్రావణ్ కుమార్‌ను పోలీసులు నిందితుడిగా చేర్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే శ్రావణ్‌కు నాంపల్లి కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. తాజాగా శ్రావణ్ కుమార్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో విచారించిన న్యాయస్థానం తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.

# 24న అఖిలపక్ష సమావేశం

### -25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



న్యూఢిల్లీ

పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందు నవంబర్ 24 (ఆదివారం)న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం ఎక్స్‌లో తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల దృష్ట్యా నవంబర్ 24న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20న ముగుస్తాయి. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తైన సందర్భంగా సంవిధాన్ సదన్ (రాజ్యాంగ దినోత్సవం)ను సెంట్రల్ హాల్‌లో లేదా పాత పార్లమెంట్ భవనంలో నిర్వహించనున్నారు. ప్రభుత్వం తన ఎజెండాను ప్రతిపక్షాలకు తెలియజేయడానికి అలాగే పార్లమెంటులో ఏయే పార్టీలు చర్చించాలనుకుంటున్న అంశాలపై చర్చించడానికి సమావేశాలకు ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించడం ఆనవాయితీగా ఏర్పాటు చేస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పలు కీలక అంశాలపై లోకసభ, రాజ్యసభ సభ్యులు చర్చించనున్నారు. అలాగే, పలు బిల్లులను సైతం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై జేపీసీ నివేదిక పార్లమెంట్ ముందుకు రానుంది. అనంతరం బిల్లును సభలో ప్రవేశపెడతారు. అలాగే జమిలీ ఎన్నికలకు సంబంధించిన బిల్లునూ తీసుకురావడనికి ప్రభుత్వం యోచిస్తోంది. 18వ లోక్‌సభ తొలి వర్షాకాల సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరిగాయి.

# లా స్టూడెంట్ పై సామూహిక లైంగికదాడి



హైదరాబాద్

విశాఖలో మరో దారుణం చోటుచేసుకుంది. న్యాయ విద్యను అభ్యసిస్తున్న ఓ విద్యార్థినిపై సామూహిక లైంగికదాడి జరిగింది. వివరాల్లోకి వెళితే%ఔ% పోలీసులు చెపుతున్న వివరాల ప్రకారం బాధితురాలు మధురవాడలోని ఎన్వీపీ లా కాలేజీలో థర్డ్ ఇయర్ చదువుతోంది. తన సహచర విద్యార్థి అయిన వంశీతో ఆమె స్నేహం చేసింది. తాను పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించిన వంశీ%ఔ% గత ఆగస్ట్ 10న కంబాలకొండకు తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత అదే నెల 13న డాబా గార్డెన్స్ లోని తన స్నేహితుడు ఆనంద్ ఇంటికి తీసుకెళ్లి మరోసారి లైంగికదాడి చేశాడు. ఆ తర్వాత వంశీ స్నేహితులు ఆనంద్, రాజేశ్, జగదీశ్ కూడా ఆమెపై లైంగికదాడి చేశారు. ఆ దృశ్యాలను తమ ఫోన్లలో చిత్రీకరించారు. ఆ తర్వాత ఆమెను బెదరిస్తూ పలుమార్లు లైంగికదాడి చేశారు. రెండు నెలల తర్వాత ఆనంద్, రాజేశ్, జగదీశ్ బాధితురాలికి ఫోన్ చేసి తమ వద్దకు రావాలని, లేకపోతే వీడియోలు బయటపెడతామని బెదిరించారు. ఈ విషయాన్ని ఆమె వంశీ దృష్టికి తీసుకెళ్లింది. వంశీ కూడా వారి కోరిక తీర్చాలని ఆమెను వేధించాడు. రోజురోజుకూ ఆమెకు వేధింపులు ఎక్కువయ్యాయి. దీంతో నిన్న ఆమె ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించింది. ఇది గమనించిన బాధితురాలి తండ్రి ఆమెను అడ్డుకుని%ఔ% ఏం జరిగిందని నిలదీశారు. దీంతో, అసలు విషయం బయటపడింది. ఆయన వెంటనే విశాఖ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నలుగురినీ అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించారు.

# అణ్వాయుధాల వినియోగానికి పుతిన్ గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ,



ఉక్రెయిన్, రష్యాల మధ్య మరింత ఉద్రిక్తలు పెంచేలా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిర్ణయం తీసుకున్నాడు. రష్యాలోని సుదూర లక్ష్యలను కొట్టేలా, సుదూర క్షిపణులను ఉపయోగించుకునేందు జో బైడెన్ ఉక్రెయిన్‌కి అనుమతి ఇచ్చారు. ఈ పరిణామం ఉక్రెయిన్ యుద్ధంలో సంఘర్షణ స్థాయిని పెంచింది. అయితే, ఈ నిర్ణయంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పందించాడు. తమపై ఎవరైనా ధాడికి దిగినట్లైతే అణ్వాయుధాలను విస్తృతంగా వాడేందుకు అనుమతి ఇచ్చారు. మంగళవారం దీనికి సంబంధించిన డిక్రీపై పుతిన్ సంతకం చేశారు. రష్యా-ఉక్రెయిన్‌పై దాడి చేసిన 1000 వ రోజు రష్యా నుంచి ఈ నిర్ణయం వచ్చింది. అంతకుముందు బైడెన్ అడ్మినిస్ట్రేషన్ కీలమైన విధాన మార్పు చేసింది. ఉక్రెయిన్ మొదటిసారిగా రష్యాలోని లక్ష్యాలను ఛేదించడానికి యూఎస్ తయారీ %ూూజమీా% క్షిపణులను ఉపయోగించడానికి అనుమతించింది. మరో రెండు నెలల్లో డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు తీసుకునే సమయంలో బైడెన్ నుంచి ఈ నిర్ణయం వచ్చింది. మంగళవారం ఉక్రెయిన్‌ని ఓడించాలని రష్యా ప్రతిజ్ఞ చేసింది. ఉక్రెయిన్‌కి పాశ్చాత్య దేశాల మద్దతు తమపై ఎలాంటి ప్రభావం చూపించదని, ఆ దేశంపై సైనిక చర్య కొనసాగుతుందని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ చెప్పారు.

# పెరుగుతున్న చలి తీవ్రత

హైదరాబాద్,



రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది. దీంతో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవడం ఇదే మొదటిసారి. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 10 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఇక హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో 12.4 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 12.8 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మంగల్‌పల్లిలో 11.4 డిగ్రీలు, దక్షిణ హైదరాబాద్‌లో 13 నుంచి 15 డిగ్రీలు, కోర్ సిటీలో 17 నుంచి 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న ఎనిమిది రోజులు వాతావరణం ఇలాగే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు..

(మొదటి తరువాయి)

కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో



కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టి ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొచ్చిందన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు.

# కొడంగల్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..?

(మొదటి తరువాయి)

అడ్డుకున్నారు. ఈ ఘటనపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.లగచర్లలో అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండే కాదు.. పట్టపగలు వెళ్లిన మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా..? అని కేటీఆర్ మండిపడ్డారు. నిజనిర్ధారణకు వెళ్లిన వారిని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..? వాస్తవాలను తొక్కిపెట్టాలని ఈ సర్కారు ఎందుకు ప్రయత్నిస్తోంది..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేశారు. కొడంగల్‌కు వెళ్లే అన్ని దారుల్లో పోలీసుల పహారా ఏర్పాటుచేశారని కేటీఆర్ తెలిపారు. మీరెంత దాచే ప్రయత్నం చేసినా నిజం దాగదు.. ఇప్పటికే లగచర్లలో కాంగ్రెస్ సర్కారు కిరాతకం ఢిల్లీకి చేరింది. దేశ రాజధానిలో మీ అరాచకపర్వంపైనే తీవ్ర చర్చ జరుగుతోంది. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను అడ్డుకోవడం అంటేనే.. కాంగ్రెస్ సర్కారు తప్పుచేసినట్టు ఒప్పుకున్నట్టే లెక్క అని కేటీఆర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలను అడ్డుకున్నందుకు క్షమాపణలు చెప్పాలి. లగచర్లలో నిర్బంధాన్ని ఎత్తివేసి.. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కారణంగా ఆర్థికంగా చితికిపోయి రైతులు, ఆటోడ్రైవర్లతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిత్యం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా కవితాత్మంగా, తీవ్రంగా స్పందించారు. రోజుకో చావుతో తెలంగాణ తెల్లారుతోందని, కాంగ్రెసోడి కుట్రలకు బలైపోతున్నదని మండిపడ్డారు. రాజ్యహింసతో రాష్ట్రం నిత్యం తల్లడిల్లుతోందని, గాయాలతో గోడుగోడునా విలపిస్తోందని విమర్శించారు. రైతు రారాజుగా బ్రతికిన తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్యమాయెనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి చిరునామాగా మారిన రాష్ట్రంలో జీవనోపాధి కరువై బడుగులు బలిపీఠం ఎక్కవట్టెనని ఆయన వాపోయారు. ఇది ఎవడు చేసిన పాపమని, ముమ్మాటికీ మార్పు తీసుకొచ్చిన శాపమేనని పేర్కొన్నారు. తన పోస్టుకు ఓ రైతు, ఓ ఆటోడ్రైవర్ ఆత్మహత్యలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్‌లను జతచేశారు.

# ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

(మొదటి తరువాయి)

ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మెజార్టీ ప్రజలు చెబుతున్నారంటూ విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అబద్ధాల పునాదుల మీద రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా. నీ హామీల అమలుపై చర్చకు మోడీ ఎందుకు? ఇక్కడ మేము ఉన్నాం. ఎక్కడ చర్చకు రావాలో రేవంత్ చెప్పాలి. మేము సిద్ధంగా ఉన్నాం. నీ ఆరు గ్యారంటీలే కాదు 420 హామీలపై చర్చిద్దామని ఈటల రాజేందర్ అన్నారు. గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మాసిటీకోసం 19వేల ఎకరాలు భూ సేకరణ చేసేందుకు ప్రయత్నించింది. ఫార్మాసిటీలను రద్దు చేస్తాని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఫోర్త్ సిటీకోసం 30వేల ఎకరాలు అంటున్నారు. ఫోర్త్ సిటీ కోసం రైతుల పొట్ట కొడుతున్నారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. కొడంగల్‌లో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. లగచర్లలో మా మీద దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నారు. అయినా, రైతులను నానా హింసలకు గురి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా నిరసన తెలుపుతున్న వారిని గుర్తించి పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. లగచర్ల రైతులు నక్సలైట్లా వాళ్లేమైనా సంఘ విద్రోహ శక్తులా అంటూ ప్రశ్నలు కురిపించారు. నర్మదా, సబర్మతి నదుల్లాగే మూసీ అభివృద్ధి జరగాలి.. అందుకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. మూసీ ఇరువైపులా ఇళ్లను కూల్చి భూములను రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ముచ్చర్లలో గత ప్రభుత్వం 14 వేల ఎకరాలు భూసేకరణ చేశారు. ఆ భూములు పోగొట్టుకున్న రైతులు కూలీలుగా మారారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో ఫార్మా సిటీ రద్దు చేసి.. రైతులకు తిరిగి భూమి ఇస్తామని చెప్పారు. ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. రియల్ ఎస్టేట్ పేరుతో రైతుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొడంగల్ లో రైతులు భూమి ఇవ్వలేమని కాళ్ళు మొక్కినా బెదిరించి సెకరించే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా కలెక్టర్ నాపై దాడి జరగలేదని చెప్పారు. లగచర్ల చుట్టూ పక్కల గ్రామాలకు మాత్రమే సమస్య కాదు.. ప్రతీ రైతు రేపటి రోజున మాకు సమస్య వస్తుందని భయపడుతున్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

(మొదటి తరువాయి)

షాకిస్తూ...సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లుగుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జివో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యూలరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారను న్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు.

# చెరువుల రక్షణకు కఠిన చర్యలు

(మొదటి తరువాయి)

పద్మారావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ వెల్లడించారు.

# మహారాష్ట్రలో నేడే పోలింగ్

(మొదటి తరువాయి)

ఉత్కంఠనెలకొంది. 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నవంబర్ 20న బుధవారం పోలింగ్ జరగనుంది. అధికార మహాయుతి కూటమి, విపక్ష మహా వికాస్ అఘాడి మధ్య పోటీ నువ్వా-నేనా అన్న రీతిలో ఉండనున్న నేపథ్యంలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకోబోతున్నారు. ఎన్‌డిఎ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోడీ ధీమాగా ఉన్నారు. ఈ క్రమంలో పోలింగ్ కోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ఉద్యోగులు తమ సామాగ్రిని తీసుకుని ప్రత్యేక వాహనాల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాకు చేరుకున్నారు. ప్రధానంగా 5 నియోజకవర్గాల పైనే అందరి దృష్టి నెలకొంది. ఇక్కడ పోటీ మహా సంగ్రామాన్నే తలపించనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వర్లి నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన అభ్యర్థిగా మిలంద్ దేవర పోటీ చేస్తుండగా, ఉద్ధవ్ థాకరే శివసేన తరఫున ఆయన కుమారుడు ఆదిత్య థాకరే బరిలో ఉన్నారు. మహారాష్ట్ర నవనిర్మాణ సేన నేత సందీప్ దేశ్‌పాండే సైతం తన అదృష్టం పరీక్షించుకుంటున్నాడు. సౌత్ ముంబై మాజీ ఎంపీ అయిన మిలంద్ దేవర అర్బన్ మిడిల్ క్లాస్ ఓటర్లపైనే ప్రధానంగా దృష్టి సారించారు. యూపీఏ-2 ప్రభుత్వంలో ఆయన సమాచార, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, షిప్పింగ్ శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఇక ఆదిత్య థాకరే 2019లో ఎన్నికల్లోకి అడుగుపెట్టి వర్లి నియోజకవర్గం నుంచి 89,248 ఓట్ల ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. కోవిడ్-19 సమయంలోనూ ఆదిత్య అందించిన సేవలకు మంచిపేరు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ పాజిటివ్ పేషెంట్ల అడ్మిషన్ వ్యవహారాలను స్వయంగా ఆయన పర్యవేక్షిస్తూ వచ్చాయి. వర్లిలో మహా నవనిర్మాణ సేనకు పెద్దగా ఓటర్ల బలం లేకున్నప్పటికీ స్థానిక సమస్యలను పరిష్కరించడంలో సందీప్ దేశ్‌పాండేకు మంచి పేరుంది. ముఖ్యంగా మరాఠీ మాట్లాడే ఓటర్లలో ఆయనకు గుర్తింపు ఉంది.

# నింగిలోకి దూసుకుపోయిన జీశాట్-20

(మొదటి తరువాయి)

34 నిమిషాల పాటు ప్రయాణించిన తర్వాత ఉపగ్రహాన్ని కక్షలోకి ప్రవేశ పెట్టారు. కాగా, 4700 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని మన రాకెట్‌లు తీసుకెళ్లేందుకు సాధ్యపడలేదు.. దీంతో స్పేస్ ఎక్స్ ద్వారా ఇస్రో ప్రయోగించింది. జీశాట్-20 శాటిలైట్ 14 ఏళ్ల పాటు సేవలు అందించనుంది. వాణిజ్య పరంగా ఇస్రో, స్పేస్‌ఎక్స్ మధ్య ఇదే తొలి ప్రయోగం అని చెప్పాలి. భారత్‌లోని మారుమూల ప్రాంతాలు, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ లాంటి ద్వీపాల్లోనూ ఇంటర్నెట్ సేవలను అందించడమే ఈ ఉపగ్రహం యొక్క ప్రధాన లక్ష్యం. అంతేకాకుండా అడ్వాన్స్‌డ్ బ్యాండ్ ఫ్రీక్వెన్సీ లక్ష్యంగా ఇస్రో దీన్ని తయారు చేసింది. జీశాట్-ఎన్2 శాటిలైట్ ద్వారా విమానాల్లో వై-ఫై సేవలు మరింత విస్తృతం కాబోతున్నాయి.

# గ్రామాల్లో పరిశుభ్రత అందరి బాధ్యత

(మొదటి తరువాయి)

పంచాయతీ భవనాలకు రంగులు వేయడానికి రూ.104.81 కోట్లు ఖర్చు చేశారని దుయ్యబట్టారు పవన్ కల్యాణ్..అయితే, భవనాలకు రంగులపై కౌన్సిల్ లో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది.. 49.8 కోట్లు పెయింట్లు, 59.72 కోట్లు రీ పెయింటింగ్ కు వినియోగించారని దుయ్యబట్టారు పవన్ కల్యాణ్.. గ్రామీణ గిరిజన విలక్షణ రంగులు టెర్రాకోట్ లో వేశారు.. 4800 కోట్లు రంగులకేనా..? ఇది గ్రామ సచివాలయాలకు వేసినవే..? అంటూ విమర్శలు గుప్పించారు.. త్వరలోనే డంపింగ్ యార్డ్‌ల ఏర్పాటు, నిర్వహణపై ఒక విధానం తీసుకొస్తామని స్పష్టం చేశారు. పంచాయతీల ద్వారా మోటివేషన్ తీసుకువస్తాం. 101 గ్రామ పంచాయతీల్లో చెత్తతో రూ.2600 కోట్లు ఆదాయం సమకూరింది. రెండున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు.. చెత్త ద్వారా వచ్చే సంపదను ఆయా కార్మికులకు కేటాయిస్తాం. బ్లీచింగ్ పౌడర్‌కే పంచాయతీల్లో డబ్బులు లేని పరిస్థితి. పంచాయతీకి నిధులు సమకూర్చే సవాల్‌ను స్వీకరించి ముందుకు సాగుతాం అన్నారు.. సర్వీస్ అంటే ఎవరూ రారు.. చెత్తతో సంపద వస్తుంది అంటేనే ముందుకు వస్తారని పేర్కొన్నారు.. అన్ని అనర్థాలకు ఒకే ఐఏయస్ కారణం. ఏ సమీక్ష చేసినా%‰% ఆయనే మూల కారణం అంటున్నారు. ఆయన ఇప్పుడు సర్వీసులో లేరు. ఎవరిని బాధ్యులను చేయాలి, నిధులు ఎలా రికవరీ చేయాలి? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.

## సంపాదకీయం

# హద్దులు దాటుతున్న రాజకీయాలు !

రాజకీయమంటే అర్థం మారిపోయింది. అధికారం కోసం నానాగడ్డి తినేందుకు నేతలు వెనకాడడంలేదు. కేవలం విమర్శలే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారు. పరస్పర విమర్శల్లో పడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అటు అధికార పార్టీ..ఇటు విపక్ష పార్టీలు పక్కన పెడుతున్నాయి.ఎంత తీవ్రంగా తిట్టి పోసుకుంటే అంత గట్టిగా రాజకీయాలు చేస్తున్నామని భావిస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా అవి హద్దులు దాటడమే వికృత పరిణామానికి పరాకాష్టగా చూడాలి. భాషను ఎలా వాడుకోవాలో తెలియడం లేదు. ఎత్తులు పై ఎత్తులు వేయడం అవసరమే కానీ అలవికాని భాషలో విమర్శలతో దాడులు చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎదుటి వారి ఆస్తులపైనా, కుటంబంపైనా దాడులు చేసే స్థితికి నేతలు రావడం సరికాదు. ఎదుటివారు ఎంతగా రెచ్చగొట్టేలా చేసినా..అంతకు పదింతలుగా అలాంటి పంథానే ఎన్నుకోవాలి. కానీ దాడులతో కట్టడి చేయాలనుకుంటే సరికాదు. నేతలు హుందాతనం కోల్పోతున్నారు. విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే అయినా అవి కూడా హద్దులు దాటుతున్నాయి. వాడరాని భాష వాడుతున్నారు. రాయరాని భాషలో మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో గతంలో దాడులు, ప్రతిదాడులు ఎప్పుడూ ఉండేవి కావు. అడపాదడపా క్షేత్రస్థాయిలో స్వల్ప ఘటనలు మాత్రమే చోటు చేసుకునేవి. కానీ ఇప్పుడా పరిస్థితి కానరావడం లేదు. అధికార పార్టీ, విపక్ష పార్టీ అన్న తేడా లేకుండా దాడులకు, ప్రతిదాడులకు తెగబడు తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. విమర్శలకూ ఓ హద్దు ఉండాలన్న ఇంగితాన్ని మరచి నేతలు ప్రవర్తిస్తున్నారు. తాజాగా మూసీ సుందరీకరణ, లగచర్ల, ఎపిలో రాజధాని, పోలవరం, విశాఖలో జగన్ అక్రమంగా నిర్మాణాలు వంటి విషయాల్లో నడిచిన డైలాగ్ వార్ కాస్తా దాడులకు దారితీస్తోంది. ఇది ముమ్మాటికీ అవాంఛనీయం. ఇలాంటి ఘటనలు జరగరాదు. అలాంటి పరిస్థితులకు రాజకీయ నాయకులు కారణం కారాదు. తెలంగాణలో ఏక్‌నాథ్ షిండే మాడల్ రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై విమర్శలు వస్తున్నాయి. బిఆర్‌ఎస్ రేవంత్ లక్ష్యంగా ఆయన పదవి ఊడిపోతుందని అంటున్నారు. లగచర్ల విషయంలో సామాన్యులకు నష్టం జరిగితే అడ్డుకోవాల్సిందే. విమర్శలను ప్రజలు ఆలోచించే విధంగా చేయాలి. నిజాలు ఉంటేనే మాట్లాడాలి.ఎలాంటి సంస్కార హీనత సరికాదు. ఎపిలోనూ ఇటీవల వైసిపి నేతల తీరు దారుణంగా ఉంది. ఐదేళ్లపాటు దాడులకు తెబడ్డారు. అక్రమంగా కేసులు బనాయించారు. నాయకులు యాత్రలు చేస్తుంటే అడ్డుకున్నారు. ఎక్కడ కాలు బయటపెట్టినా పోలీసులు నో చెప్పారు. సభలూసమావేశాలు నిర్వహించుకోకుండా చేసారు. కేసులు పెట్టి వేధించారు. విపక్షాలను అడ్డుకోవడం కోసం అనేక దుర్మార్గాల కు పాల్పడ్డారు. ఇప్పుడు ఎపిలో శాంతిభద్రతలు లేవంటూ గగ్గోలు పెడుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసంబ్లీకి వస్తామని అంటున్నారు. ఇంతకన్నా దారుణం ఉండదు. ఐదేళ్ల పాటు సిఎంగా చేసిన జగన్ నిబంధనలు తెలయకుండా,తన వైఫల్యాలను గుర్తించకుండా వ్యవహరిస్తున్నారు. గతంలో మల్లన్న సాగర్ విషయంలో నిరంకుశంగా వ్యవహరించి, రైతులపై కేసులు పెట్టిన బిఆర్‌ఎస్ ఇప్పుడు లగచర్ల విషయంలో నానాగడ్డీ కరుస్తోంది. ఫార్మాసిటీ పేరుతో బలవంతంగా భూములు లాక్కున్న కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. అయితే ఎప్పుడైనా, ఎక్కడైనా భూసేకరణ మాత్రం బలవంతంగా సాగరాదు. సామాన్య ప్రజలకు నష్టం జరిగకుండా అడ్డుకోవాల్సిందే. సమస్యలను పెద్దవి చేసిచూపుతూ ..మొత్తంగా రాజకీయాల్లో హింసను జొప్పిస్తున్నారు. ఎవరిది పైచేయి అనేకన్నా అనేక సందర్భాల్లో అధికార పార్టీకి పోలీసులు వత్తాసుగా మారారు. దాడులకు తెగబడుతున్నా చూసీచూడనట్లుగా మిన్నకుంటున్నారు. మొత్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు శృతి తప్పుతున్నాయి. హద్దులు మీరుతున్నాయి. దాడులకు నేతలు తెగబడుతున్నారు. ఇది ఫ్యాక్షన్ తరహా రాజకీయం తప్ప మరోటి కాదు. వాంఛనీయం అస్సలు కాదు. ఇలాంటి వాటికి స్వస్తి చెప్పాలి. లేకుంటే ప్రజలు అయినా ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇక లగచర్ల విషయంలో ప్రభుత్వం పునరా లోచన చేయాలి. బలవంతపు భూసేకరణమాత్రంసరికాదు. తెలంగాణలో అనాగరిక రాజ్యం నడుస్తున్నదని, నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని, ఏహోదా లేని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి డిఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నట్లు బిఆర్‌ఎస్ ఆరోపిస్తున్నది. తెలంగాణలో అరాచక పాలనపై ప్రధాని మోదీ సహా రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు మొత్తంగా బీజేపీ ఎందుకు స్పందించటం లేదని కేటీఆర్ నిలదీస్తున్నారు. గతంలో బిఆర్‌ఎస్ సర్కార్ ఉన్నప్పుడు కూడా ఇలాంటి డిమాండ్‌లే వచ్చాయి. మరి ఆనాటి పాలనపైనా విచారణకు ఆదేశిస్తే మంచిదే. అమాయక పేదల పక్షాన బీజేపీ,బిఆర్‌ఎస్ నేతలు ఎందుకు సవతి తల్లి ప్రేమను ఒలకబోస్తున్నారన్నే ముఖ్యం. గిరిజనులపై పోలీసులే లైంగిక వేధింపులకు పాల్పడ్డారని బిఆర్‌ఎస్ చేస్తున్న విమర్శల్లో నిజాలను వెలికి తీయాలి. ఇప్పటికైనా కేంద్రానికి మనసుంటే ఈ ఘటనపై వెంటనే విచారణ చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సరార్ చేసిన అఘాయిత్యాలపై బాధితులు మానవ హకుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్‌ను కలిసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్ల ద్వారా న్యాయం జరుగుతుందని బాధితులకు, తమకు విశ్వాసం ఉన్నదని కేటీఆర్ చెప్పారు. దాష్టీకానికి పాల్పడిన పోలీసులకు నోటీసులు ఇస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. 'లగచర్ల ఘటనను దేశ ప్రజాస్వామ్యం దృష్టికి తెస్తం.. రాజ్యసభలో మా ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులతో వివరించి తెలంగాణలో రేవంత్ బండారాన్ని ఎండగడుతం అని స్పష్టంచేశారు. అయితే సమస్యలను దృష్టికి తెచ్చే క్రమంలో ఎలాంటి అలజడులు, పరస్పర నిందా రోపణలు సరికాదు. రాజకీయాల్లో మంచి వాతావరణం కోసం అందరూ కృషి చేయాలి.

# చట్టంతోనే సోషల్ మీడియా అదుపు సాధ్యం!




అమెరికా, యూరోప్ దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో సోషల్ మీడియా చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయి. దీనికితోడు%-% ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం వంటి కారణాలతో సాంఘిక మాధ్యమాలు అసాంఘిక మాధ్యమాలుగా మారుతున్నాయి. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు సోషల్ మీడియా ఒక ఆయుధంగా మారింది. ఎందరో సంస్కర్తలకు, ఆదర్శవాదులకు నిలయమైన ఆంధ్రప్రదేశ్ నేడు ఈ సోషల్ మీడియా కారణంగానే కులాంధ్రప్రదేశ్‌గా అపఖ్యాతి పాలవుతున్నది. ఎంతోమంది కన్నీళ్ళకు సోషల్ మీడియా వేదికగా మారింది. అమాయకులైన అనేక మంది జీవితాలు మధ్యంతరంగా ముగుస్తున్నాయి. ఇటువంటి స్థితిలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోషల్ మీడియాను వేదిక చేసుకొని ఆరాచకంగా వ్యవహారించిన వారిపై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేయడం అభినందనీయం. ఇదంతా చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొన్నట్టు అనిపించినా, కనీసం ఇప్పటికైనా పోలీసు వ్యవస్థ చర్యలు తీసుకొనే విషయంలో బాధ్యతగా వ్యవహరించడం అవసరం. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, సమాచార చేరవేతకు, ప్రభుత్వమూ ప్రజల మధ్య సంధానానికీ ఎంతో ఉపయోగపడగలిగే సోషల్ మీడియాను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటలను మార్ఫ్ చేస్తూ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా కల్పించడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్‌ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే గాక అనేకమంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజురోజుకీ చోటు చేసుకొంటున్న మార్పులను ప్రజల కంటే ముందు మోసగాళ్ళూ, సంఘ విద్రోహులూ అందిపుచ్చుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాను అసాంఘిక కార్యకలాపాల కోసం వాడుతున్న సంస్థలను, వ్యక్తులను నియంత్రించేందుకు ప్రభుత్వ కఠిన వ్యవహార శైలి మాత్రమే సరిపోదు. పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాలి. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏమార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఉన్నాయి. సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారాన్ని చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం అక్కడ ఉంది. ఇదే చట్టాన్ని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలను, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు. యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగిలించినా, దుర్వినియోగం చేసినా భారీ మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘిక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతంకాని సమాచారాలను ప్రచారం చేయకుండా ఉండటం కోసం ప్రత్యేకంగా 'డిజిటల్ సర్వీస్ ఆక్ట్'ను రూపొందించారు. అదే విధంగా అభ్యంతరకరమైన మాటలు, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించడానికి వీలుగా 'ఈయు హేట్ స్పీచ్ కోడ్'ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అబద్ధపు మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియా నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా 'నెట్‌వర్క్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆక్ట్'ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి 'ఆన్‌లైన్ సేఫ్టీ ఆక్ట్' అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా చైనా, సింగపూర్‌లలో కూడా సోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్‌బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలన్నీ పైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. మన దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి 2021లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు. ఈ చట్టం ప్రకారం ఆన్‌లైన్‌లో అసాంఘీక అంశాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కాని సమాచారాలను నియంత్రించాల్సి ఉంది. అయితే ఇందుకు అవసరమైన నిపుణులను, ఇతర సిబ్బందిని ప్రభుత్వాలు తగినంతగా నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్ల సంపాదన, అధికారమే పరమావధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమ గురించి తాము ఎంత గొప్పగా ప్రచారం చేసుకున్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయ పార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా ఉంటున్నాయి. ఇటువంటి నీచపు సలహాలలో భాగంగానే ఒక కులాన్ని దెబ్బతీయడం కోసం "కొండమీద అమ్మవారు... కొండ కింద కమ్మవారు" వంటి దుర్మార్గపు నినాదాలను ప్రచారంలోకి తెచ్చారు. ఇటువంటి అసాంఘిక ప్రచారాన్ని సమర్థంగా నివారించాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి. ఈ మేరకు మేధావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగినవారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి. ఈ మేరకు మేధావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి.

# ట్రంప్ 2.0: వాణిజ్య యుద్ధాలే!



వ్యాకరణం బోధిస్తూ మా తెలుగు టీచర్ 'రావణుణ్ణి శ్రీరాముడు చంపాడు' అని ఉదహరించిన వాక్యం ట్రంప్ ఎన్నిక సందర్భంగా గుర్తు వస్తోంది. రాముడు 'కర్త', రావణుడు 'కర్మ', 'చంపాడు' క్రియ. ఈ వ్యాకరణ విశేషాన్ని అమెరికా అధ్యక్ష ఎన్నిక ఫలితాల ప్రచార సరళికి వర్తింపజేస్తే ట్రంప్ కర్త అవుతాడు. అయితే అది సత్యం మాత్రం కాదు. 'ట్రంప్ అనూహ్యమైన విజయం సాధించాడు', 'ప్రత్యర్థి డెమొక్రటిక్ పార్టీ ఓట్ బ్యాంకుని సైతం కొల్లగొట్టాడు', 'ఏ స్త్రీలు, మైనార్టీలకూ, వలస కార్మికులకూ, నాన్ వైట్ జాతులకు వ్యతిరేకమో వాటి ఓట్లు సైతం కొల్లగొట్టి విజేతగా నిలిచాడు' అని పబ్లిసిటీ జరుగుతోంది. పై లెక్కన డొనాల్డ్ ట్రంప్ 'కర్త', కమలా హారిస్ 'కర్మ', ఓటమి 'క్రియ'మరో ప్రచార సరళి చూద్దాం. 'అనూహ్య ఆధిక్యతతో ట్రంప్ గెలిపించబడ్డాడు', 'ప్రత్యర్థి పార్టీ ఓట్లు సైతం బదిలీ చేయబడ్డాయి', 'ఆటుపోట్లకి గురైన ట్రంప్‌ని నిలబెట్టి విజేతగా మార్చింది', 'ఏ వర్గాలకు వ్యతిరేకంగా దూషణలకు ట్రంప్‌ని ప్రేరేపించిందో అదే వర్గాల ఓట్లు వేయించింది'. ఈ ప్రకారం ట్రంప్ 'కర్మ'గా మారతాడు. ఓటమి క్రియే! ఇది కర్త లేని 'రావణుడు చచ్చెన్' వంటి వాక్యం. నిజానికి ట్రంప్ సాధించిన విజయం కాదిది. ట్రంప్‌కి చేకూర్చబడ్డ విజయం. ఈ రెండో ప్రచార సరళిలో కర్త అదృశ్యశక్తిగా ఉంటుంది. అదే అమెరికా పెట్టుబడి! పైగా టీ పార్టీ ఉద్యమంగా మొదలై 'మన అమెరికాని మళ్ళీ గొప్పరాజ్యం చేద్దాం' అనే ఉద్యమాన్ని తెర వెనక నుండి నడిపిస్తున్న పెట్టుబడిలోని ఓ కొత్త శిబిరం. అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ రెండవసారి ఎన్నిక వర్తమాన ప్రపంచాన్ని తీవ్ర కుదుపునకు గురిచేసింది. ట్రంప్ మొదటి ప్రభుత్వ పాలన బాధిత సమూహాలుగా మారిన శ్రేణులు కూడా రెండోసారి ట్రంప్ గెలుపునకు సాయం చేయడం విస్మయం కలిగించేదే. ఇది అమెరికాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ట్రంప్ వ్యతిరేక రాజకీయ శక్తుల దృష్టిలో సైతం అనూహ్య ఫలితమే. అయితే ఆ గెలుపు 78 ఏండ్ల ట్రంప్ వ్యక్తిగత ఘన విజయంగా సాగే ప్రచార సరళి వాస్తవ విరుద్ధమైనది. ట్రంప్ వ్యక్తి కాదు. ట్రంప్ పార్టీ స్వతంత్ర రాజకీయ సంస్థ కాదు. ఆయన పార్టీ అమెరికా పెట్టుబడికి ప్రాతినిధ్యం వహిస్తోంది. అది చేపట్టిన వ్యూహం, ఎత్తుగడలకి దక్కిన విజయం. అది ఒక వ్యక్తికి అంటగట్టడం సరికాదు. వ్యక్తిగతంగా సమర్థుడైనా వ్యక్తిగత విజయం కాదు. ట్రంప్‌ని పోటీలో నిలబెట్టి గెలిపించిన పెట్టుబడిదారీ వర్గం సాధించిన విజయమది. ట్రంప్ ఆకస్మికంగా ఆకాశం నుండి రాలిపడ్డ తార కాదు, ఊడిపడ్డ ఉల్క అసలే కాదు. వర్తమాన అంతర్జాతీయ రంగంలో పరస్పర విరుద్ధ శక్తుల మధ్య సంఘర్షణలో పుట్టి పెరుగుతున్న తీవ్ర మితవాద రాజకీయ వ్యవస్థకు శక్తిమంతమైన ప్రతినిధి మాత్రమే. ఈ ఎన్నికల్లో 'యుద్ధాలు వద్దు, వాణిజ్యం ముద్దు' అన్న ట్రంప్ నినాదంలో వాస్తవ శాంతి లేదు. అది నాటి బుష్ యుద్ధోన్మాద విధానానికి వ్యతిరేకమూ కాదు. అమెరికాకి ప్రపంచ వాణిజ్య సంస్థతో లాభం జరక్కముందే తొందరపడి యుద్ధాలకు దిగిందనీ, తద్వారా యుద్ధ ఊబిలో పూర్వ వైభవాన్ని కోల్పోయిందనీ, పూర్వ వైభవం రావాలంటే సైనిక యుద్ధాల కంటే వాణిజ్య యుద్ధాల తొలి అవసరం ఉందని ఈ రెండో శిబిరం వాదిస్తోంది. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థతో అమెరికా కంటే చైనా వంటి ఆర్థిక వ్యవస్థలు బలపడ్డ స్థితి నుండి గుణపాఠం. అమెరికా అప్పుల కొంపగా మారడానికి కారణమైన సైనిక యుద్ధాల్ని వెంటనే నిలిపి వాణిజ్య యుద్ధాలపై కేంద్రీకరణ చేద్దామనే ఎత్తుగడలో బాగమిది. అధిక సుంకాలతో చైనా వంటి ఆర్థిక వ్యవస్థలపై నిరాయుధ యుద్ధాలతో డబ్ల్యుటీవో విచ్ఛిన్నమైనా వెనకాడకూడదని కూడా ఈ శిబిరం వాదిస్తోంది. ఆఫ్ఘాన్, ఇరాక్‌లపై యుద్ధాల వల్ల అమెరికా పౌర సమాజంలో పెరిగిన వ్యతిరేకత ఆధారంగా ఈ శిబిరం ట్రంప్ యుద్ధ వ్యతిరేకిగా ఫోకస్ చేసే వ్యూహం పన్నింది. బుష్‌తో అమెరికా పెట్టుబడి ఏకగ్రీవశక్తిగా నిలిచి నాడు ప్రాంతీయ యుద్ధాలను చేయిస్తే, నేడు అందులో ఓ శిబిరం వేరుపడి మూడో ప్రపంచ యుద్ధానికి పూర్వ రంగ స్థితిని ట్రంప్‌తో సృష్టించజూస్తోంది. సామ్రాజ్యవాదానికి లెనిన్ పేర్కొన్న ఐదు లక్షణాల్లో అవి వెనకబడ్డ దేశాలకు సరుకులకు బదులు పెట్టుబడిని ఎగుమతి చేయడం! ఆ ఎగుమతైన పెట్టుబడి ఆ దేశాల్లో చౌక శ్రమశక్తితో సరుకుల్ని ఉత్పత్తి చేయడం కూడా అందులో భాగమే. తమ స్వంత దేశాల్లో సరుకులు, సేవల ఉత్పత్తుల కోసం వెనకబడ్డ దేశాల నుంచి చౌక శ్రమశక్తిని దిగుమతి చేసుకోవడానికి కూడా అది దారి తీస్తుంది. ఇవి వాటి సహజ లక్షణాలే. వాటికి వ్యతిరేకంగా తమ దేశానికి పరిశ్రమల్ని తెచ్చి సరుకుల ఉత్పత్తుల దేశంగా మార్చి, విదేశీ చౌక శ్రామికుల దిగుమతి నియంత్రణని, తద్వారా 'గ్రేట్ అమెరికా' నిర్మాణం చేస్తాననీ ట్రంప్ హామీ ఇచ్చాడు. రోజుకు ఐదారు డాలర్ల జీతం గల దేశాల నుంచి గంటకి పది, ఇరవై డాలర్ల జీతాలు గల అమెరికాకి తెస్తాననడం ఆచరణలో కాలచక్రాన్ని అడ్డుకోవడమే. అదో భ్రమ. తాత్కాలికంగా విదేశీ సరుకుల్ని దిగుమతి కాకుండా అధిక సుంకాల ద్వారా అడ్డుకోవచ్చు. అదే సమయంలో అధిక జీతాల స్వదేశీ కార్మికులతో పని చేయించే ప్రయత్నానికి అమెరికా పెట్టుబడిదారీ వర్గం నుండే తిరుగుబాటు రావచ్చు

ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

# సీఎం వరంగల్ టూర్

- -వరంగల్ పై వరాల జల్లు
- -ముఖ్యమంత్రి పర్యటనకు ముస్తాబైన ఓరుగల్లు
- -హనుమకొండ వరంగల్ జిల్లాలో మొత్తం 4684.37 కోట్లతో అభివృద్ధి పనులు
- -మరిన్ని కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రకటించే అవకాశం
- -90 కోట్లతో కాళోజి కళాక్షేత్రం ప్రారంభం
- -అండర్ డ్రైనేజీ వ్యవస్థకు 4170 కోట్లు
- -నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం - 12 లక్షలు
- -నయీమ్ నగర్ బ్రిడ్జి ప్రారంభం - 8.30 కోట్లు
- -మున్సిపల్ పరిపాలన భవనం శంఖుస్థాపన - 32.50 కోట్లు
- -అండర్ డ్రైనేజీ వ్యవస్థ శంఖుస్థాపన - 4170 కోట్లు
- -పాలిటెక్నిక్ కళాశాల శంఖుస్థాపన - 28 కోట్లు
- -ఇంటర్నల్ రింగ్ రోడ్ శంఖుస్థాపన - 80 కోట్లు
- -వరంగల్ తూర్పు అభివృద్ధి పనుల శంకుస్థాపన - 3 కోట్లు
- -ఇందిరమ్మ ఇళ్ల మంజూరు శంఖుస్థాపన 43.15 కోట్లు
- -ఫ్లడ్ డ్రైనేజీ సిస్టం శంఖుస్థాపన - 160.3 కోట్లు
- -రహదారుల అభివృద్ధి - 49.50 కోట్లు
- -పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట రోడ్డు 4 లైన్ల విస్తరణ - 6.50 కోట్లు.


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ

సీఎం రేవంత్ రెడ్డి రాక కోసం వరంగల్ జిల్లా ఎన్నో ఆశలతో ఎదురుచూస్తోంది. దానికి అనుకూలంగానే సీఎం సైతం కోట్ల రూపాయలు జిల్లా పై వరాల జల్లు కురుపించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది . తెలంగాణ రాష్ట్ర నికి రెండవ రాజధానిగా పేరున్న వరంగల్ జిల్లాను అదే స్థాయిలో అభివృద్ధి చేసేందుకు పలు అభివృద్ధి కారక్రమాలకు రూప కల్పనా చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి మంగళవారం దాదాపు 4684.37 కోట్ల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధిపనులు ప్రారంభోత్సవాలు శంఖుస్థాపనలు మంగళవారం చేయనున్నారు. ప్రజా పాలనా ప్రజా విజయోత్సవాలా కార్యక్రమానికి మంగళవారం అయన హనుమకొండ రానున్న నేపథ్యంలో ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు జిల్లా యంత్రంగంతో పాటు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు జిల్లాలో గత రెండు రోజుల నుండి ఇక్కడే ఉండి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. పట్టణం అంత లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు రోడ్ల మరమ్మతులు చేసి పెయింటింగ్స్ వేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు పట్టణం ముస్తాబై ఎదురుచూస్తోంది.

ఇప్పటికే దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న గ్రేటర్ వరంగల్ మాస్టర్ ప్లాన్ ను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శతాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న మామునూర్ ఎయిర్ పోర్ట్ కల నెలవేరబోతోంది. సాంస్కృతిక రంగం ఎప్పటి నుండే వేచి చూస్తున్న కాళోజీ కళాక్షేత్రం ప్రారంభానికి సిద్ధం అయింది. నయీమ్ నగర్ బ్రిడ్జి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఇలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు ఒకటొకటిగా చర్యలు చేపడుతోంది.

మామునూర్ ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది 60ఏళ్ల క్రితమే మామునూర్ ఎయిర్పోర్ట్ లో విమానాలు దిగాయి రెండవ ప్రపంచ యుద్ధంలో ఈ ఎయిర్పోర్ట్ ని వినియోగించుకున్నట్టు చరిత్ర చెబుతోంది. గత ప్రభుత్వాలు మామునూర్ ఏర్పాటుకు ప్రయత్నం చేసినప్పటికీ వివిధ కారణాలతో సాధ్యం కాలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు మామూనూర్ ఎయిర్పోర్ట్ ఏర్పాటును సుగమం చేసారు. ఎయిర్పోర్ట్ కు సంబంధించి హనుమకొండ పర్యటనలో కీలక నిర్ణయాలను ముఖ్యమంత్రి ప్రకటించనున్నారు. సాంస్కృతిక రంగానికి వేదిక సిద్ధమైనది. హనుమకొండలో నిర్మితమైన కాళోజీ కళాక్షేత్రంను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి ఈ మంగళవారం ప్రారంభించనున్నారు. ఈ కళాక్షేత్రం 4.20 ఎకరాల విస్తీర్ణంలో, రూ. 95 కోట్ల వ్యయంతో 1.77 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. ప్రధాన ఆడిటోరియం 1,127 మంది సీటింగ్ సామర్థ్యంతో 4 గ్రీన్ రూములు , ఆడియో సిస్టం తో కూడిన ఒక రిహార్సల్ హాల్ , ఆధునిక వీడియో ప్రొజెక్టర్, స్టేజి లైటింగ్ ఏర్పాటు చేసారు. 3 ఫంక్షన్ లాబీలు , 6 రూములు , కాళోజి ఆర్ట్ గాల్లరీ, 500 కెవిఏ జనరేటర్ , ట్రాన్స్ఫార్మర్ , ఎలివేటర్లు ఏర్పాటు చేసారు. వీల్ చైర్లకు అనుకూలమైన ర్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు కళాక్షేత్ర ఆవరణలో కాళోజి విగ్రహం, చెట్లు , రెండు ఫౌంటైన్లు, గ్రీనరీ ని అభివృద్ధి చేశారు. అత్యాధునిక ఆడియో-విజువల్ సిస్టమ్‌లతో ఇది సాంస్కృతిక కార్యక్రమాలు, థియేటర్ ప్రదర్శనలు, ఇతర కళారంగ కార్యక్రమాలకు అనువైన వేదికగా మారనుంది. కళాక్షేత్రం ప్రారంభోత్స వానికి ముందుగా కాళోజీ నారాయణరావు విగ్రహాన్ని ఆవిష్కరించి, ఆర్ట్ గ్యాలరీని సందర్శిస్తారు వరంగల్ పట్టణానికి అండర్ డ్రైనేజీ వ్యవస్థ. హైదరాబాద్ తరవాత వరంగల్ పట్టణం లో అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలనీ గతంలో పలుమార్లు ప్రతిపాదనలు వెళ్లాయి. వివిధ కారణాలు వల్ల పనులు కార్యరూపం దాల్చలేదు. ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి అండర్ డ్రైనేజీ నిర్మాణం కొరకు 4170 కోట్లు మంజూరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి పనులకు సంబంధిచి అయన మంగళవారం శంఖుస్థాపన చేయనున్నారు. గ్రేటర్ వరంగల్ కు పరిపాలన మాస్టర్ ప్లాన్ ఆమోదించడం తో పాటు అందుకు తగ్గ హంగు ఆర్భాటం ఉండేలా పరిపాలన భవనం కు 32 .50 కోట్ల తో నిధులు మంజూరి చేశారు. జిల్లాకు ఐకాన్ లాగా నిర్మించేలా ప్లాన్ చేశారు ప్రస్తుతం ఉన్న మున్సిపల్ భవనం 50 ఏండ్ల క్రితం నిర్మించారు. అక్కడే నూతన భవనాన్ని నిర్మించేందుకు మున్సిపల్ శాఖా సిద్ధమైంది.వరంగల్ కరీంనగర్ రహదారి పై నయీమ్ నగర్ వద్ద ఉన్న ప్రధా రహదారి పై ఎన్నో ఏళ్లగా వేచి చూస్తున్న మోరి నిర్మాణం పూర్తి అయింది. గతంలో ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వం నాలా విస్తరణ పనులు పూర్తి చేసుకొని బఫర్ జోన్స్ నిర్ధారించుకొని నాలా పనులు పూర్తి చేసుకొని బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తెచ్చంది. దీని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు ఈరోజు సాయంత్రం జరగనున్న బహిరంగ సభ జిల్లా యంత్రంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి జిల్లాతో పాటు లక్ష మంది మహిళలు వస్తారని అంచనా వేస్తున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. వివిధ జిల్లాలకు సంబందించిన గుర్తింపు పొందిన వస్తువులతో మహిళా శక్తి మేళ ను ఏర్పాటు చేసారు. ఇందులో 20 స్టాల్స్ ఏర్పాటు చేసి ఈ స్టాల్స్ లో దాదాపు 40 రకాల వివిధ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. జనగాం జిల్లా కి సంబందించిన పెంబర్తి హస్త కళా వస్తువులు, నారాయణ్ పేట్ నుండి చీరలు, టెర్రకోట జ్యువలేరి , హ్యాండ్లుమ్స్, భూపాలపల్లి నుండి దస్త్రి పట్టు వస్తువులు, చేర్యాల నుండి నకశి పెయింటింగ్స్, యాద్రాద్రి నుండి పోచంపల్లి , ఇక్కత్ వస్త్రాలు... ఇలా వివిధ జిల్లాలకి చెందిన గుర్తింపు పొందిన ఉత్పత్తులను ఈ స్టాల్స్ లో ప్రదర్శిస్తున్నారు.

## ఆరోగ్యశ్రీ పరిధిలోకి మరిన్ని ఆసుపత్రులు

### -వంద నుంచి 150 నెట్‌వర్క్ వైద్యశాలల పెంపునకు కసరత్తు


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ

ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తోంది. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఖ్యను పెంచనుంది. ఆరోగ్యశ్రీ కింద చికిత్సకు గతేడాది వరకు రూ.5 లక్షల వరకు పరిమితి ఉండేది. కాంగ్రెస్ వచ్చిన వెంటనే దీన్ని రూ.10 లక్షల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకొంది.సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ పథకానికి బడ్జెట్‌ను 50% అదనంగా పెంచడంతో మొత్తంగా రూ.1433.73 కోట్లకు చేరింది. ఈ ఏడాది జులైలో 1375 వైద్య చికిత్సల ధరలను 20 శాతం పెంచడంతో పాటు మరో 163 రకాల చికిత్సలను కలపడంతో ఈ పథకం కింద అందించే చికిత్సల సంఖ్య 1835 వరకు పెరిగింది. న్యూక్లియర్ మెడిసిన్, ఇంటర్‌వెన్షనల్ రేడియాలజీ వంటి ఖరీదైన చికిత్సలను కూడా చేర్చారు.త్వరలో ఆరోగ్యశ్రీ కింద ఉన్న ఎంపానెల్డ్ ఆసుపత్రుల సంఖ్యను వంద నుంచి 150 వరకు పెంచాలని భావిస్తోంది.ప్రస్తుతం పథకం కింద ఉన్న ఆసుపత్రుల సంఖ్య 371 వరకుఉంది.దీంతో పేదలందరికీ చికిత్స అందించేలా ఇప్పుడు ఎంపానెల్ట్ ఆసుపత్రులన్నింటిలో సత్వర చికిత్స అందించడమే కాకుండా చిన్న చిన్న పట్టణాల్లో ఉన్న 30 నుంచి 50 పడకల ప్రైవేటు ఆసుపత్రులను అనుసంధానం చేయాలని భావిస్తోంది.ప్రొసీజర్లను పెంచే దిశగా...నెట్‌వర్క్ ఆసుపత్రుల పెంపుతోపాటు ప్రొసీజర్లను కూడా పెంచేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. ఉదాహరణకు రోగికి స్టెంట్ వేస్తే ఒకే ప్రొసీజర్ కింద కాకుండా అందులో భాగంగా చేసే రక్త పరీక్షలు, ఇతర కీలక పరీక్షలను కూడా చేర్చాలని చూస్తున్నారు. ఒక జబ్బుకు చికిత్స అందిస్తే దానికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు, ఔషధాలు కూడా పథకం కింద రావాలని సర్కారు యోచిస్తోంది.ఏపీ ఆరోగ్యశ్రీ కింద అందించే చికిత్సల్లో ఎక్కువ ప్రొసీజర్లు పాటిస్తున్నందున అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేయాలని చూస్తున్నట్లు సమాచారం.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై

# హైకోర్టు కీలక తీర్పు





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్, నవంబర్ 19:ప్రజా స్వేచ్ఛ

ఇప్పటికే రెగ్యులర్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తొలగించ వద్దని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఇక ముందు భర్తీ చేసే ఉద్యోగాలన్నీ చట్ట ప్రకారం నిర్వహించాలని హైకోర్టు తన ఆదేశాల్లో వెల్లడించింది. నేటి నుంచి ప్రభుత్వ ఉద్యోగాలన్నీ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ కాకుండా నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేయాలని తన ఆదేశాల్లో హైకోర్టు పేర్కొంది.కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై తెలంగాణ హైకోర్టు మంగళవారం ఈ తీర్పు వెలువరించింది. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాలు చేశారు. ఈ నేపథ్యంలో హైకోర్టు పైవిధంగా స్పందించింది. గతంలో 5,600 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే జీవో 16లోని సెక్షన్ 10ఏ ద్వారా రెగ్యులరైజ్ చేయడాన్ని సైతం ఈ సందర్భంగా హైకోర్టు తప్పు పట్టింది.రాష్ట్రంలో మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. వారిలో దాదాపు 3 వేల మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది ఒకేషనల్ లెక్చరర్లు, 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్య శాఖలో 837 మంది సహాయకులతోపాటు వివిధ విభాగాల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులను సైతం గత ప్రభుత్వం క్రమబద్దీకరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నిరుద్యోగులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ తరహా నిర్ణయాల కారణంగా తమ భవిష్యత్తు దెబ్బ తింటుందంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## నాలుగు గుంటల భూమి ఉంటే రెండు గంటలు చొప్పున

# విడదీసి అమ్మదామంటే అవకాశం లేని భూ చట్టాలు ?

ప్రజా స్వేచ్ఛ

భూ చట్టాలు భూమి యజమానులను ఇబ్బంది పెడుతున్నాయి రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన కొద్దీ భూ చట్టాలు మారుతూ రావడం వలన కోడూరి చంద్రయ్య గా నేను చెబుతున్నాను నాకు నాలుగు గంటల భూమి ఉన్నది అది ఇండ్ల ప్లాట్లకు ఉపయోగపడతుంది దానిని రెండు ప్లాట్లుగా విడదీసి రెండు గుంటలకు ఒకటి చొప్పున అమ్ముదామంటే రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు లేని చట్టాలు తయారైనాయి నా అవసరానికి నా కుటుంబ అవసరాలకు ఆ ఉన్న భూమిని అమ్ముకుందామంటే భూ చట్టాలు మారి ఈ విధంగా ఇబ్బందులు పెట్టడం బాగాలేదు దీనిని వెంటనే సవరించి 10 గుంటల భూమి ఉన్న రెండు గుంటలు చొప్పున ఐదుగురికి అమ్మే విధంగా భూ చట్టం సవరించి చిన్న భూ యజమానులను ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాము. జన్నారం మండలం జన్నారం శివారులోని సర్వే నంబర్ 70 లో కోడూరు చంద్రయ్య పేరిట మరియు మే నెని శ్రీనివాసరావుల పేరిట తొమ్మిది గంటల భూమి ఉన్నది. ఇది పేదవాళ్లు నివసించే గూడెం సేవాదాస్ నగర్ అంటారు దీనిని రెవెన్యూ వాళ్లు ఆన్లైన్లో నమోదు



చేయలేదు రిజిస్ట్రేషన్ చేయమంటే వీలు లేదు అంటున్నారు. నా కుటుంబాల అవసరాల కోసం నేను అమ్ముకుంటానంటే ఈ విధంగా భూ చట్టాలు సవరించి భూములు కొద్దిగా ఉన్న యజమానులను ఇబ్బంది పెట్టడం బాగాలేదు సవరించి పేదవానికి ఉన్న భూమిని పేదవారికి అమ్ముకొనటానికి అవకాశం కల్పించుటకు చట్టాలను సవరించి రూపొందించాలని కోరుతున్నాము ఈ ఏరియాలో కేవలం గుంటకు రెండు లక్షల లోపు ధరతోనే అమ్మబడుతది. ఇది పూర్తిగా పేద కుటుంబాల వారు పేద కులాలవారు ఉండే ఏరియా కొనుక్కునే వాళ్ళు కూడా ఒకే దిక్కు తొమ్మిది గుంటలు 10 గుంటలు తీసుకునే స్థితిలో లేరు వాళ్లు నివాసయోగ్యానికి కేవలం రెండు గుంటలు మాత్రమే తీసుకునే స్తోమత కలదు దీని గురించి చట్టాన్ని సవరించి చిన్న చిన్న బిట్లుగా అమ్మటానికి అవకాశం కల్పించవలసిందిగా కోడూరి చంద్రయ్య గారు కోరుతున్నారు

# డి.ఎస్.పి కి బిజెపి వినతి పత్రం

**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 19 ప్రజా స్వేచ్ఛ**
మిర్యాలగూడ డివిజన్ పరిధిలో అక్రమ వలసవాదులపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మిర్యాలగూడ శాఖ నేడు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు కు వినతి పత్రం సమర్పించింది.వివరాల ప్రకారం, మిర్యాలగూడలో బాంగ్లాదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ కొలకత్తా వంటి వివిధ రాష్ట్రాల నుండి రోహింగ్యాంగులు అక్రమంగా వలస వచ్చి నివసిస్తున్నారు. ఈ వారు ఆధార్ కార్డులు, ధ్రువీకరణ పత్రాలు లేకుండా స్థానికులుగా పేరుపెట్టి మొగ్గం పనులు, మహిళలను మోసం చేయడములో పాల్గొంటున్నారు. ఇటీవల హైదరాబాద్ లో లవ్ జిహాద్ పేరుతో హిందూ అమ్మాయిలను మోసం చేసే



సంఘటనలు వెలుగుచూడటం, అలాగే చీరలకు ఎంబ్రాయిడ్ పేరుతో పట్టణ ప్రజలను మోసం చేసే ఘటనలు చోటు చేసుకున్నాయి.ఈ నేపథ్యంలో, అక్రమ వలసవాదులపై నిఘా ఏర్పాటు చేసి, వారి ఆధార్ కార్డులను పరిశీలించి, ఆధారాలు లేకుండా ఉంటే వారిని అదుపులోకి తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు వనం మదన్ మోహన్, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి సైదులు, పట్టణ అధ్యక్షులు బొట్టు సోములు, జిల్లా ఉపాధ్యక్షులు బంటు యదగిరి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్ నాయక్, చిలుకూరి శ్యామ్, దుండిగాల కృష్ణ, పగడాలా యాదగిరి, నాగరాజు, రమేష్, కొండల్ బీజేవైఎం నాయకులు నేరెళ్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు. ర్యక్రమం మిర్యాలగూడ పట్టణంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కీలకమైనది.

# ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం కోసం కృషి

**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 19ప్రజా స్వేచ్ఛ**



మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ భవన్‌లో మంగళవారం భారత తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇందిరా గాంధీ జీవితచరిత్ర రాజకీయాల్లో రాణించాలనుకునే మహిళలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆమె కుటుంబం దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప నాయకులను అందించింది. ఇందిరమ్మ రాజ్యాన్ని నిర్మించడమే లక్ష్యంగా రాహుల్ గాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, మరియు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్తా, దుర్వాసనతో బైపాస్ రోడ్

# ప్రజలకు జంట సమస్యలు





**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 19 ప్రజా స్వేచ్ఛ**
మిర్యాలగూడ పట్టణంలోని తండా బైపాస్ రోడ్ వై జంక్షన్ నుండి ఈదులగూడెం బైపాస్ చౌరస్తా వరకు, అలాగే ఖమ్మం బాదలాపురం బంధం వరకు రోడ్డు పక్కన చెత్తాచెదారంతో కలుషిత వాతావరణం ఏర్పడుతోంది. ముఖ్యంగా చికెన్ షాపుల నుంచి వెలువడుతున్న కోళ్ల వేస్టేజ్‌లు, పాడైపోయిన పండ్లు, ఇతర చెత్తను రోడ్డు పక్కన పడేయడం వల్ల తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది.సామాజిక సేవకుడు మారం శ్రీనివాస్ ఈ సమస్యను మున్సిపాలిటీ కమిషనర్, చైర్మన్ దృష్టికి తీసుకువెళుతూ, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ, ఈ పరిస్థితుల వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా పెద్దలు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

**ముఖ్య సమస్యలు:**

1. దుర్వాసనతో బాధలు: చెత్తను కాల్చడం వల్ల వచ్చిన పొగ, దుర్వాసన వాతావరణాన్ని కలుషితం చేస్తోంది.
2. దోమల ఉత్పత్తి: చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తోంది.
3. ఆరోగ్యపరమైన సమస్యలు: వృద్ధులు, చిన్నారులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు.మారం శ్రీనివాస్ ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తూ, చెత్త సమస్య పరిష్కారానికి మున్సిపాలిటీ తక్షణ చర్యలు తీసుకుని, ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలి, అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మున్సిపాలిటీపై ఉందని స్థానికులు చెబుతున్నారు.

## రాంగ్ పార్కింగ్ లోఉన్న ట్రాలీ ఆటో ఢీకొని..

# ద్విచక్ర వాహనదారుడు మృతి..!




**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 19 ప్రజా స్వేచ్ఛ**



అద్దంకి - నార్కట్ పల్లి రహదారిపై రాంగ్‌ల పార్కింగ్ లో ఆటో ట్రాలీని నిలపడంతో ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటనమిర్యాలగూడ మండలం గూడూరు సమీపంలో చోటుచేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్సై లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం. కృష్ణాజిల్లా నందివాడమండలం అరపిరాల గ్రామానికి చెందినగోగులముడి తంబి (40) వైట్ పిఎస్ లో వెల్డింగ్‌పని చేస్తున్నాడు. హెూండా యాక్టివా పై సోమవారం ఉదయం వాడపల్లి నుంచిమిర్యాలగూడ వస్తుండగా గూడూరు సమీపంలోఆటో ట్రాలీ రాంగ్ పార్కింగ్ లో నిలిపి ఉంది. స్కూటీ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. కాగారాత్రి 7 గంటలకు మృతి చెందాడు. మృతుడికిఒక కుమార్తె ఉన్నది. మృతుడి భార్య ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నది. అతని భార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి

**-బీసీ డెడికేటెడ్ కమిషన్ కలిసిన బీసీ నేత లింగంగౌడ్**



**మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 19ప్రజా స్వేచ్ఛ**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భుసాని వెంకటేశ్వరరావును కలిసి వినతపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయమే జరుగుతుందని 55 శాతం పైగా ఉన్న బీసీలకు అత్తెసరు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని విద్యా ఉద్యోగ రంగాల్లో కూడా బీసీల జనాభా తగ్గట్టు రిజర్వేషన్లు పెంచాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో కరుణాకర్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**-ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు**




**రఘునాథపల్లి,నవంబర్19,ప్రజా స్వేచ్ఛ**
రఘునాథపల్లి మండల కేంద్రంలో ఇందిరాగాంధీ 108 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ అధ్యక్షతన మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ జయంతి వేడుకల సందర్భంగా జనగామ జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ భాష్మియా,జిల్లా నాయకులు నామాల బుచ్చయ్య, పేర్ని రవి, చింతకింది శ్రీహరి,రంగు రాజు,గాదె మహేందర్, కడారి రవి, బిర్రు మధు,యువజన నాయకులు శ్రావణ్, శివప్రసాద్,అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## సెట్ (స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్)లో క్వాలిఫై అయిన కూటికంటి మధు

**-సెట్ లో అర్హత సాధించడం తో డిగ్రీ, పీజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమింపబడవచ్చు**

**కేసముద్రం,నవంబర్ 19, ప్రజా స్వేచ్ఛ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరం సెప్టెంబర్ లో నిర్వహించి,నిన్న విడుదల చేసిన సెట్ (స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్) కెమిస్ట్రీ సబ్జెక్ట్ లో ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కూటికంటి మధు అర్హత సాధించారు. కెమిస్ట్రీ విభాగం పరీక్ష లో 2727 అభ్యర్థులు నమోదు చేసుకోగా 2211 మంది ఉత్తీర్ణత అవ్వగా అందులోనుండి 5.88 శాతం తో చివరగా రాష్ట్ర వ్యాప్తంగా 130 మందిని మాత్రమే అర్హులయ్యారు.కాగా ఈ అర్హత పరీక్ష రాయాలంటే పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయి ఉండాలి. ఈ పరీక్ష లో అర్హత సాధిస్తే డిగ్రీ, పీజీ కళాశాల లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేయుటకు అర్హులవుతారు.

# కలెక్టర్ ను కలిసిన రెడ్ క్రాస్ జిల్లా కమిటీ

**ఆలేరు ఆర్సీ నవంబరు 19(ప్రజా స్వేచ్ఛ**
యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ హనుమంతరావును, అదనపు కలెక్టర్ వీరారెడ్డిని మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ కార్యవర్గం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ,పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవ



కార్యక్రమాలను కలెక్టర్కు వివరించారు. జిల్లా కేంద్రంలో భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ ను అదనపు కలెక్టర్ ను కలిసిన వారిలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మి నర్సింహారెడ్డి ,రాష్ట్ర యం సి మెంబర్ రావుల మహేందర్ రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డైరెక్టర్లు డాక్టర్ శేక్ హామీద్ పాశ, జంపాల అంజయ్య, రామ్బాయమ్మ, ఎస్ ఎన్ చారి, తదితరులు ఉన్నారు.

## బిజినెస్

# గూగుల్ క్రోమ్ ఫర్ సేల్..?

### అల్ఫాబెట్‌పై యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ఒత్తిడి ఎందుకు..?!

ఇంటర్నెట్, సెర్చింజన్ సర్వీసుల్లో ఆధిపత్యం ప్రదర్శిస్తున్న గూగుల్ క్రోమ్‌పై అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ కన్నెర్ర చేసిందా.. ? అంటే అవుననే సమాధానమే వస్తున్నది. గూగుల్ క్రోమ్ ఇంటర్నెట్ బ్రౌజర్‌ను అమ్మేయాలని దాని మాతృసంస్థ అల్ఫాబెట్ మీద డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ఒత్తిడి తెస్తున్నదని బ్లూంబర్గ్ సోమవారం ఓ వార్త ప్రచురించింది. సెర్చింజన్ మార్కెట్‌పై చట్ట విరుద్ధంగా గూగుల్ ఏకఛత్రాధిపత్యం ప్రదర్శిస్తున్నదని ఆగస్టులో ఓ న్యాయమూర్తి రూలింగ్ కూడా ఇచ్చారు. అదే జడ్జి ముందు డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డీవోజే) ఈ ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గూగుల్ ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్ కు సంబంధించి చర్యలు తీసుకోవాల్సి ఉందని డీఓజే పేర్కొన్నట్లు అధికార వర్గాల కథనందీనిపై అధికారికంగా స్పందించడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ నిరాకరించింది. మరోవైపు




గూగుల్ రెగ్యులేటరీ అఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ లీ అన్నే ముల్హోలాండ్ స్పందిస్తూ.. 'డీవోజే రాడికల్ ఎజెండా ముందుకు తీసుకొస్తున్నది. దీని వెనుక న్యాయ సమస్యలు ఉన్నాయి. ఇది వినియోగదారులకు నష్టం చేకూరుస్తుంది' అని వ్యాఖ్యానించారు. బడా టెక్ కంపెనీల ఏకఛత్రాధిపత్యానికి చెక్ పెట్టేందుకు బైడెన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తిరిగి ఎన్నికవ్వడం కూడా దీనిపై ప్రభావం చూపుతుందని సమాచారం. తన పట్ల వివక్ష ప్రదర్శించిన గూగుల్ ను ఒక నెల రోజుల తర్వాత విచ్ఛిన్నం చేయడం మంచి ఐడియా కదా అని అధ్యక్ష ఎన్నికలకు రెండు నెలల ముందు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. గూగుల్ ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ వాడుకుంటున్నందుకు ఆ సంస్థ ఆపిల్, ఇతర స్మార్ట్ ఫోన్ల తయారీ కంపెనీలకు ఏటా బిలియన్ల కొద్ది డాలర్లు చెల్లిస్తుంది. ఇందుకు ప్రతిగా గూగుల్, ఇతర స్మార్ట్ ఫోన్ సంస్థలు గూగుల్ క్రోమ్ ను డిఫాల్ట్ సెర్చింజన్ గా వినియోగిస్తుంటారు. ఇక నుంచి దీనికి చెక్ పెట్టాలని ప్రాసిక్యూటర్లు ప్రణాళిక రూపొందించారు. గూగుల్ క్రోమ్ ను విక్రయించాలా..? వద్దా..? ఇతర ప్రత్యామ్నాయాలు ఆలోచించాలా అన్న విషయమై ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం.


## ఈఎంఐ పద్ధతిలో బంగారం రుణాల చెల్లింపు..!



**న్యూఢిల్లీ :** బంగారం తనఖా రుణాల్లో ఇప్పటి వరకు ఈఎంఐ (నెల వారి వాయిదాలు) చెల్లించే పద్ధతి లేక అనేక మంది ఏకకాలంలో అప్పులు చెల్లించలేక ఆ పసిడిని వదిలేసుకుంటున్న ఘటనలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. మరోవైపు ఈ రుణాల జారీలో అనేక లోపాలు ఉన్నాయి. బంగారం విలువ నిర్ధారణలో లోపాలు, వేలంలో పారదర్శకత లేమి వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు రుణ గ్రహీతలు వడ్డీ చెల్లించి బంగారం రుణాలను దీర్ఘకాలం కొనసాగిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గుర్తించింది. వీటిని సరిదిద్దాలని ఆర్‌బీఐ ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనికి అనుగుణంగా బ్యాంక్‌లు కొత్త విధానాన్ని తీసుకురావాలని భావిస్తున్నాయి. రుణం పొందిన వెంటనే సమానమైన నెలవారీ వాయిదాలలో వడ్డీ, అసలు చెల్లించేలా కొత్త విధానాన్ని రూపొందిస్తున్నాయని సమాచారం. రుణదాతలు రుణగ్రహీతల చెల్లింపు సామర్థ్యాన్ని పరిశీలించాలని, కేవలం పూచీకత్తుపై మాత్రమే ఆధారపడకూడదని ఆర్‌బీఐ ఇటీవల ఆదేశాలు జారీ చేసిందని సీనియర్ బ్యాంకింగ్ అధికారి ఒకరు తెలిపారు. ప్రస్తుతం బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు బంగారం తాకట్టుపై ఇచ్చే రుణాల చెల్లింపునకు బుల్లెట్ రీపేమెంట్ ఆప్షన్ ఇస్తున్నాయి. రుణ కాలపరిమితి పూర్తయిన తర్వాత రుణ గ్రహీత తాను తీసుకున్న మొత్తం రుణం ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. అదే విధంగా గడువుకు ముందే అసలూ వడ్డీ చెల్లించి రుణగ్రహీత తాను తాకట్టు పెట్టిన బంగారం విడిపించుకోవచ్చు. ఆర్‌బీఐ గణంకాల ప్రకారం.. గత సెప్టెంబర్ 20 నాటికి బ్యాంకులన్నీ సుమారు 1.4 లక్షల కోట్ల విలువైన బంగారం తనఖా రుణాలు జారీ చేశాయి.

## 213 కోట్ల భారీ జరిమానా.. అప్పీల్‌కు వెళ్లనున్న మెటా

మార్క్ జుకర్‌బర్గ్ ఆధీనంలోని ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ మాతృసంస్థ అయిన మెటా కు భారీ షాక్ తగిలింది. దాని అనుబంధ సంస్థ అయిన వాట్సాప్ ప్రైవసీ విధానం ద్వారా మార్కెట్ ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేసిన కారణంగా కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా మెటా ప్లాట్‌ఫామ్‌కు భారీ జరిమానా విధించింది. ఏకంగా రూ.213.14కోట్ల జరిమానా వేసింది.అయితే, సీసీఐ నిర్ణయంపై మెటా తాజాగా స్పందించింది. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. సీసీఐ నిర్ణయంతో తాము ఏకీభవించడం లేదని తెలిపింది. 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ కారణంగా యూజర్ల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లలేదని




తెలిపింది. దీనిపై అప్పీల్‌కు వెళ్లే యోచనలో ఉన్నట్లు వెల్లడించింది. కాగా, ప్రైవసీ విధానానికి సంబంధించి 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ ప్రకారం.. వాట్సప్ సేవలను పొందడం కొనసాగించాలంటే, ఇందులో లభించే డేటాను మెటా కంపెనీలతో పంచుకునేందుకు వినియోగదారులు తప్పనిసరిగా అంగీకరించాలి. 2016 నాటి విధానం ప్రకారం.. ఈ విషయంలో వినియోగదారులదే తుది నిర్ణయం. అయితే, అందుకు భిన్నంగా కొత్త విధానాన్ని అమలు చేసినందుకు ఈ మెటాకు సీసీఐ ఫైన్ వేసింది. ఇలాంటి పద్ధతులు సరికాదని, తమ వివరాలను మెటాతో పంచుకోవాలా, వద్దా అని నిర్ణయించుకునే హక్కును వినియోగదారులకు ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఇవ్వాలని సీసీఐ స్పష్టం చేసింది. ఐదేళ్ల వరకు ప్రకటనల ప్రయోజనాల కోసం మెటా కంపెనీలతో యూజర్ డేటాను పంచుకోవడం నిలిపివేయాలని వాట్సాప్‌ను సీసీఐ ఆదేశించింది.

# కోహ్లిలా రోహిత్ కెప్టెన్సీ చేయగలడా?

### ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్

సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. ముచ్చటగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేనకు ఈ సిరీస్ అత్యంత కీలకం. ఈ సిరీస్‌ను కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. కాగా, గత రెండు ఆస్ట్రేలియా పర్యటనల్లో టీమిండియానే విజయం సాధించింది. 2018/19, 2020/21లో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ విజేతగా భారత్ నిలిచింది. అయితే గత ఆస్ట్రేలియా పర్యటనల్లో టీమిండియా విజయం సాధించడంలో కెప్టెన్‌గా విరాట్ కోహ్లి, కోచ్‌గా రవిశాస్త్రి ముఖ్య పాత్ర పోషించారని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్



అన్నాడు. ఇప్పుడు అదే తరహా ప్రదర్శన ప్రస్తుత రోహిత్ శర్మ, కోచ్ గౌతమ్ గంభీర్ నుంచి ఆశించవచ్చా అని వాన్ ప్రశ్నించాడు. కోహ్లి నాయకత్వాన్ని రోహిత్ భర్తీ చేస్తాడా లేదా అని చూడాల్సి ఉందని, కానీ రవిశాస్త్రి లాంటి మరో కోచ్ అయితే దొరకదని అభిప్రాయపడ్డాడు. "స్టీవ్ స్మిత్ తిరిగి నాలుగో స్థానానికి వచ్చాడు. అతను నిలకడగా పరుగులు చేస్తున్నాడు. ప్రశాంతతో ఉన్నాడు. ఇక విరాట్ కోహ్లికి ఆస్ట్రేలియాలో గొప్ప సక్సెస్ ఉంది. అయితే ఇరు జట్లలోని నాలుగో స్థానంలో వచ్చే ఈ బ్యాటర్లలో.. ఎవరు అత్యుత్తమ ప్రదర్శన చేస్తారనే దానిపై, ఆయా జట్ల విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. రెండు దశాబ్దాల క్రితం కంగారూల గడ్డపై తొలి ఇన్నింగ్స్‌లో 500 పరుగులను అంచనా వేయొచ్చు. కానీ బుమ్రా, కమిన్స్, స్టార్క్ వంటి బౌలర్ల ప్రదర్శనతో 350 స్కోరు కూడా తీవ్ర పోటీనిచ్చే స్కోరు" "గత రెండు పర్యటనల్లో భారత్ విజయవంతమైంది. అప్పుడు వాళ్లకు ఆకర్షణీయమైన కోచ్ రవిశాస్త్రి ఉన్నాడు. కెప్టెన్‌గా విరాట్ కోహ్లి ఉన్నాడు. ఆస్ట్రేలియాను ఎదుర్కోవాలంటే ఒక్కటే మార్గమని నేను భావిస్తా. దూకుడుగా ఉంటూ ఓ అడుగు ముందుకేస్తూ ఎదుర్కొనేలా సిద్ధమవ్వాలి. రవిశాస్త్రి, విరాట్ కోహ్లి ఆ పనిచేశారు. అయితే ప్రస్తుత భారత శిబిరంలో రవిశాస్త్రి ఎవరు? మరో రవిశాస్త్రి లేడని నేను భావిస్తున్నాను. ఇక కెప్టెన్‌గా మరో కోహ్లి ఎవరు? రోహిత్ అలానే చేయగలడా? భారత్ మరికొన్ని వారాలు ఇదే కఠిన సవాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని మైకేల్ వాన్ పేర్కొన్నాడు.

## స్పోర్ట్స్

## భారత్ లాంటి టాప్ జట్లకు కోచ్‌గా ఉండటం చాలా కష్టం

### భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25 నవంబర్ 22న ప్రారంభం అవనుంది. పెర్త్ వేదికగా ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య నవంబర్ 22 నుంచి మొదటి టెస్ట్ ఆరంభం అవుతుంది. న్యూజీలాండ్ చేతిలో దారుణ ఓటమి నేపథ్యంలో కెప్టెన్ రోహిత్ శర్మ సహా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు కీలకంగా మారింది. భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలన్నా.. ఆస్ట్రేలియాపై సిరీస్‌ను 4-0తో కైవసం చేసుకోవాలి. ఆసీస్ జట్టుపై గెలుపు కోసం గౌతీ వ్యూహాలను సిద్ధం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్.. గంభీర్‌కు కీలక సూచన చేశాడు. ఆసీస్ గడ్డపై భారత్ మెరుగైన ప్రదర్శన చేయాలంటే.. కోచ్ గంభీర్ ప్రశాంతంగా ఉండాలని సూచించాడు. స్పోర్ట్స్ జర్నలిస్ట్ జతిన్ సప్రూ యూట్యూబ్ ఛానెల్‌లో హర్భజన్ సింగ్ మాట్లాడుతూ%ౌ% 'భారత్ లాంటి టాప్ జట్లకు కోచ్‌గా ఉండటం చాలా కష్టం. ఎవరైనా కుదురుకోవడానికి సమయం తీసుకుంటారు. ఫలితాలు బాగా వస్తే.. గంభీర్ టీమ్‌ని గెలిపిస్తున్నాడని అందరూ అంటారు. లేదంటే విమర్శలు చేస్తారు. ఆస్ట్రేలియాతో సిరీస్ ముఖ్యమైనది. చాలా అంశాలు పరీక్ష పెడుతాయి. గౌతీ కోపం, సహనాన్ని ఈ సిరీస్ పరీక్షిస్తుంది. గంభీర్ తన కోపాన్ని నియంత్రించుకోలేడు. ఇలా చేస్తే సీనియర్ ప్లేయర్స్ విసుగు చెందుతారు. కోపాన్ని నియంత్రించుకునే టెస్టులో గంభీర్ పాస్ కావాలి' అని అన్నాడు.'గౌతమ్ గంభీర్‌కు ఆస్ట్రేలియా పర్యటన చాలా కీలకం. ప్రతిఒక్కరికీ ఒక్కో అభిప్రాయం ఉంటుంది. ప్రస్తుతం మాత్రం అందరి దృష్టి గౌతీపైనే ఉంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా మెరుగ్గా ఆడకపోతే.. గంభీర్ అయిపోతాడు. విమర్శకులకు అతడు లక్ష్యంగా మారతాడు. గౌతీ ప్రశాంతంగా ఉండాలని, భారత జట్టు బాగా ఆడాలని నేను కోరుకుంటున్నా' అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు. గత రెండు పర్యాయాలు ఆసీస్ గడ్డపై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని భారత్ గెలుచుకున్న విషయం తెలిసిందే.

# డబ్బు కోసమే నేను ఢిల్లీని వదల్లేదు

### రిషభ్ పంత్ క్లారిటీ

తన ఐపీఎల్ కెరీర్ ఆరంభం నుంచి గత సీజన్ దాకా ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్‌ను ఈసారి ఆ ఫ్రాంచైజీ రిటైన్ చేసుకోలేదు. రిటెన్షన్ ఫీజు విషయంలోనే పంత్.. ఢిల్లీ యాజమాన్యంతో విభేదించాడని అప్పట్లో పుకార్లు షికార్లు చేశాయి. తాజాగా దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కూడా స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన నేపథ్యంలో పంత్ స్పందించాడు. 'నా రిటెన్షన్ అంశం డబ్బుతో ముడిపడి లేదని నేను కచ్చితంగా చెప్పగలను' అని గవాస్కర్ మాట్లాడిన వీడియోకు ఎక్స్‌లో రిట్కప్లై ఇచ్చాడు





# మినాక్షిచౌదరికి మరో ఛాన్స్

'తండేల్' సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నారు నాగచైతన్య. ఆ తరవాత 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాడు. స్క్రిప్ట్ పనులు దాదాపు పూర్తయ్యాయి. ఇప్పుడు నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల కోసం ఎంపిక జరుగుతోంది. ఈ చిత్రంలో కథానాయికగా మీనాక్షి చౌదరిని ఎంచుకొన్నట్టు చిత్ర వర్గాల నుంచి సమాచారం. చైతూ పక్కన నటించడం మీనాక్షికి ఇదే మొదటిసారి.. ఈ కాంబో ఫ్రెష్ గా ఉంటుందని చిత్రబృందం అనుకుంటోందట. ఈ సినిమాలో పూజా హెగ్డే కథానాయికగా నటించబోతోందని కూడా వార్తలు వస్తున్నాయి. దాంతో ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండబోతున్నట్టు ఫిక్సయింది. మీనాక్షి చౌదరి ఈ ఏడాదంతా బిజీ బిజీగా గడుపుతోంది. సంక్రాంతికి ఆమె నటించిన 'గుంటూరు కారం' విడుదలైంది. మహేశ్‌కు మరదలుగా కనపించింది. ఇటీవల విడుదలైన 'లక్కీ భాస్కర్'తో సూపర్‌హిట్ అందుకుంది. మొన్నే మట్కా విడుదలైంది. ఈ వారంవిడుదల కానున్న మెకానిక్ రాకీలో కూడా ఆమె కథానాయికగా నటించింది. 2025 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానున్న 'సంక్రాంతికి వస్తున్నాం'లో కథానాయికగా నటిస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ బిజీయెస్ట్ కథానాయిక గా మారింది మీనాక్షి. ప్రస్తుతం తన చేతిలో నాలుగు సినిమాలున్నాయి. ఇప్పుడు చైతూ సినిమా కూడా యాడ్ అయింది.




# రిలీజ్‌కు ముందే పుష్ప-2 రికార్డు

పుష్పరాజ్ అంటే ఫైర్ అనుకుంటివా.. వైల్డ్‌ఫైర్ అనుకుంటూ అల్లు అర్జున్ ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ట్రైలర్ సెకండ్స్‌లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పటికే ఓవర్సీస్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా అరుదైన రికార్డును సాధించింది ఈ చిత్రం. అమెరికా అడ్వాన్స్ బుకింగ్స్‌లో తాజాగా 1 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ వసూలు చేసింది ఈ చిత్రం. సినిమా విడుదలకు ఇంకా 15 రోజులు ఉండగా.. ఇప్పుడే 1 మిలియన్ కలెక్ట్ చేయడంతో అమెరికాలో ఈ ఫీట్ సాధించిన ఫస్ట్ సినిమాగా నిలిచింది. అయితే విడుదలకు ముందే ఈ రేంజ్‌లో బుకింగ్స్ ఉంటే ఇంకా విడుదలయ్యాకా ఎలా ఉంటుందో అని ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు.



# జాన్వీ కపూర్‌లో ఈ టాలెంట్ కూడా ఉందా..!

బాలీవుడ్ ముద్దగుమ్మ జాన్వీ కపూర్ హీరోయిన్ గా హిందీలో రాణిస్తుంది. అలాగే తెలుగులోకి రీసెంట్ గా ఎంట్రీ ఇచ్చి భారీ హిట్ అందుకుంది. హిందీలో వరుసగా సినిమాలు చేసినా అవి ఈ అమ్మడికి అంతగా గుర్తింపు తీసుకురాలేదు. కానీ తెలుగులో ఎన్టీఆర్ తో చేసిన దేవర సినిమా జాన్వీ క్రేజ్ ను డబుల్ చేసింది. తొలి తెలుగు సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుంది. అలాగే ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ అందుకుంటుంది. ప్రస్తుతం దేవర 2లోనూ నటిస్తుంది జాన్వీ. అలాగే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ బుచ్చిబాబు కాంబోలో వస్తున్న సినిమాలోనూ జాన్వీ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కాదు. అలాగే పలు హిందీ ప్రాజెక్ట్స్ కూడా ఓకే చేసింది ఈ ముద్దుగుమ్మ. జాన్వీ కపూర్ నటి మాత్రమే కాదు.. మంచి పెయింటర్ కూడా.. తాజాగా సోషల్ మీడియాలో ఆమె వేసిన పలు పెయింటింగ్స్ ఫోటోలను అభిమానులతో పంచుకుంది. ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ షాక్ అవుతున్నారు.జాన్వీ అద్భుతంగా పెయింట్ చేసింది. ఈ అందాల భామతో ఇంత టాలెంట్ ఉందా.,. అంటూ అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఇక ఈ ఫోటోలకు " మా డాడీ నన్ను పెయింటింగ్స్ పట్టుకొని ఓ స్టూడెంట్ లాగా ఫోటో దిగమని చెప్పాడు.



# సంక్రాంతికి వస్తున్నాం..

## థియేటర్లలోకి వచ్చే టైం చెప్తామంటున్న వెంకటేశ్ టీం

యాక్టర్ వెంకటేశ్ నటిస్తోన్న తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. ఎఫ్2, ఎఫ్3 సినిమాల తర్వాత మరోసారి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. 3గా వస్తోన్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన ఈ మూవీ టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ లుంగీ ధరించి సీరియస్‌గా తుపాకీ పట్టుకుని ఉండగా.. ఓ వైపు ఐశ్వర్య రాజేశ్ చీరలో.. మరోవైపు మీనాక్షి చౌదరి మోడ్రన్ అవతార్‌లో కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని 2025లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుండగా.. రేపు ప్రెస్‌మీట్‌లో విడుదల తేదీని ప్రకటిస్తామని తెలియజేశారు మేకర్స్. భారీ బడ్జెట్‌తో కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే , ప్రముఖ తమిళ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

# నయనను మాజీ ప్రియుడు యాక్టింగ్ చేయవద్దన్నాడట..!





లేడీ సూపర్ స్టార్ నయనతార ప్రొఫెషనల్‌గా ఎంత పాపులారిటీ సంపాదించుకుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. గతంలో పర్సనల్ లైఫ్‌కు సంబంధించి రిలేషన్ షిప్స్‌తో తరచూ వార్తల్లో ఉంటూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచేది. ప్రస్తుతం సక్సెస్‌ఫుల్‌గా విఘ్నేశ్ శివన్‌తో వైవాహిక జీవితాన్నిఎంజాయ్ చేస్తోంది నయనతార. అయితే నటుడు, కొరియోగ్రఫర్ ప్రభుదేవాతో చాలా ఏండ్ల క్రితం రిలేషన్ షిప్‌లో ఉన్న ఈ భామ 2011లో పెండ్లికి కూడా రెడీ అయిందని.. వెడ్డింగ్‌కు కొన్ని రోజుల ముంద ప్రభుదేవా-నయనతార విడిపోయారని వార్తలు వచ్చాయని తెలిసిందే. నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీలో రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పటి ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకుంది. తెలుగులో వచ్చిన శ్రీరామరాజ్యం తన చివరి సినిమా అనుకున్నానంది నయనతార . తాను సినిమాలను విడిచిపెట్టాలని ఎప్పుడూ కోరుకోలేదని.. అయితే తన మాజీ బాయ్‌ఫ్రెండ్ తనను పెళ్లి చేసుకోవాలంటే యాక్టింగ్ వదిలేయాలని షరతు పెట్టినట్లు చెప్పింది. పెళ్లికి ముందు నటించడం మానేయమని అప్పటి తన ప్రియుడు కండిషన్ పెట్టాడని స్పష్టం చేసింది. దివంగత లెజెండరీ దర్శకుడు బాపు డైరెక్ట్ చేసిన శ్రీరామరాజ్యంలో నయనతార సీతగా నటించిన విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ చివరి రోజున ఇదే తన చివరి సినిమా అని భావోద్వేగానికి కూడా లోనైంది. అయితే ఆ తర్వాత మాత్రం అలాంటి షరతులేమి లేకుండా సినిమాల్లో సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని కొనసాగిస్తోంది నయనతార. మొత్తానికి సినిమాలు వద్దని చెప్పింది ప్రభుదేవానే అంటూ పరోక్షంగా హింట్ ఇచ్చేసిందని ఇండస్ట్రీ అంతా తెగ చర్చ నడుస్తోంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492